తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT

సంపుటి: 1 సంచిక: 104 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ గురువారం 21 -11-2024 వెల: 5/రూ -






## జనంలోకి మనం..


### రాష్ట్రాభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యం

### స్వయంగా గ్రామాల్లో పర్యటిస్తా

- టీడీపీతోనే సంక్షేమం ప్రారంభం
- అభివృద్ధితోనే రాష్ట్రానికి సంపద
- సంక్షేమానికి సర్కారు ఆదాయం
- వైసీపీ పాలనలో రాష్ట్రం విధ్వంసం
- అప్పులు, తప్పులు, పాపాలు, నేరాలు
- సవాళ్లు, సమస్యలను అధిగమిస్తాం
- శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం
- కూటమి ప్రభుత్వ పాలనపై చంద్రబాబు

అమరావతి: "రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ప్రజలు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. వారి ఆకాంక్షల మేరకు పరిపాలన చేస్తాం. రాష్ట్రాభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిద్దాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. బుధవారం శాసనసభలో కూటమి పాలనపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. "రాష్ట్రానికి ప్రజలే ఆస్తి.

2లో



## పరిశ్రమలు పెడుతుంటే ఎందుకంత కడుపుమంట?

### మీ హయాంలో ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించిన్రు

### నేను 1,100 ఎకరాలు తీసుకుంటుంటే కాళ్లలో కట్టెలు పెడుతున్నరు

- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్
- నాకు భూమి విలువ తెలుసు.. గ్రామాల్లో మనకున్న గౌరవం భూమి
- భూ సేకరణ లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయ్? బుద్ధి లేదా కేసీఆర్?
- కేసీఆర్ రూ.1.80 లక్షల కోట్లతో ప్రాజెక్టులు చేపట్టి ఒక్కదాన్నీ పూర్తి చేయలేదన్న సీఎం
- వేములవాడ రాజన్న ఆలయంలో పూజలు..అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నేను జెడ్పీ సభ్యుడి నుంచి సీఎం దాకా అన్ని పదవులూ చేపట్టా.. నాకు భూమి విలువ ఏంటో తెలుసు. గ్రామాల్లో మనకు ఉన్న గౌరవం భూమి...నాకు తెల్వదా..? అందుకే సేకరించే భూమికి మూడింతలు అధికంగా పరిహారమివ్వాలని అధికారులకు చెప్పా. ఈ మేరకు చట్ట సవరణ చేయాలని ఆదేశించా.**

కరీంనగర్: 'నేను జెడ్పీ సభ్యుడి నుంచి సీఎం దాకా అన్ని పదవులూ చేపట్టా.. నాకు భూమి విలువ ఏంటో తెలుసు. గ్రామాల్లో మనకు ఉన్న గౌరవం భూమి...నాకు తెల్వదా..? అందుకే సేకరించే భూమికి మూడింతలు అధికంగా పరిహారమివ్వాలని అధికారులకు చెప్పా.

- మిగతా 2, వ పేజీలో

## హిమాచల్ భవన్ జప్తు.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను కాకుండా.. బదులుగా సర్కస్‌లను నడుపుతోంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. హిమాచల్‌లో రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్..

2లో



## నా తల్లి, చెల్లి పేరుతో రాజకీయాలు

### చంద్రబాబుకూ కుటుంబం ఉంది

- తన తల్లిదండ్రులకు తిండి పెట్టారా?
- వారికి ఆయన తలకొరివి పెట్టారా?
- షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా?
- కుటుంబంలో విభేదాలు నిజమే
- మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలు

2లో



## గయానాతో 10 ఒప్పందాలు

- ప్రధాని మోదీకి అపూర్వ స్వాగతం
- అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీతో భేటీ

జార్జిటౌన్: పలు రంగాల్లో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకో వాలని భారత్, గయానా నిర్ణయించాయి. వ్యవసాయం, హైడ్రోకార్బన్లు మొదలుకుని ఫార్మా, డిజిటల్ పేమెంట్ల దాకా 10 రంగాల్లో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

2లో

## మాకు 'సాగర్' పగ్గాలివ్వాలి

### కృష్ణా బోర్డు 19వ సమావేశం ఎజెండాలో తెలంగాణ డిమాండ్

- చట్టం ప్రకారం సాగర్ భద్రత, నిర్వహణ, పర్యవేక్షణ తెలంగాణ పరిధిలోకే వస్తుంది
- ఇందులో ఏపీ జోక్యానికి, మా విధుల కబ్జాకు తావు లేదని స్పష్టీకరణ

2లో



నాగార్జునసాగర్ పగ్గాలను తమకే అప్పగించాలని తెలంగాణ చేస్తున్న డిమాండ్‌తోపాటు ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీపై చర్చించడానికి డిసెంబర్ 3న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశం జరగనుంది.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

- కోటి దీపోత్సవంలో పాల్గొననున్న ద్రౌపదీ ముర్ము
- శుక్రవారం శిల్పకళావేదికలో లోక్ మంథన్‌కు హాజరు



2లో



## 25న వాయుగుండం

### దక్షిణ కోస్తా, రాయలసీమల్లో వర్షాలు

### 23వ తేదీ నాటికి అల్పపీడనంగా..

## ప్రశాంతంగా మహారాష్ట్ర ఎన్నికలు



2లో

# ప్రశాంతంగా మహారాష్ట్ర ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ముంబై/రాంచీ: మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 288 స్థానాల్లో బుధవారం ఒకే విడతలో పోలింగ్ నిర్వహించారు. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. సాయంత్రం 5 గంటలకల్లా 60 శాతం ఓటింగ్ నమోదైంది. నక్సల్స్ ప్రభావిత గడ్చిరోలీ చిల్లాలో 69.63 శాతం, ముంబైలో 51.41 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా 1,00,186 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 4,100 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. బాలీవుడ్ నటులు షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్, రణబీర్ కపూర్, రితేశ్ దేశ్‌ముఖ్, జెనీలియా తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ నాగపూర్‌లో ఓటు వేశారు. శివసేన(యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే తన మేనల్లుడికి, మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తన కుమారుడికి ఓటు వేయడం విశేషం. మాహిమ్‌లో రాజ్ ఠాక్రే తనయుడు అమిత్ ఠాక్రే పోటీ చేస్తున్నారు. బాంద్రా ఈస్ట్ స్థానంలో ఉద్ధవ్ ఠాక్రే మేనల్లుడు వరుణ్ సర్దేశాయ్ పోటీకి దిగారు. రాష్ట్రంలో ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. మరోవైపు ఉత్తరప్రదేశ్, పంజాబ్, కేరళ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా బుధవారం ఉప ఎన్నికలు నిర్వహించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీడ్ అసెంబ్లీ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థి గా బరిలోకి దిగిన బాలాసాహెబ్ షిండే(43) బుధవారం మృతిచెందారు. ఒకవైపు పోలింగ్ కొనసాగుతుండగానే ఆయన ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా విషాదం సృష్టించింది. బీడ్ పట్టణంలోని ఛత్రపతి సాహూ విద్యాలయ పోలింగ్ బూత్‌లో మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఆయన ఒక్కసారిగా కుప్పకూలారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. జార?ండ్‌లో రెండో/చివరి విడత అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రెండో విడతలో భాగంగా బుధవారం 38 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 5 గంటలవరకు 67.59 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. మొత్తం 12 జిల్లాల్లో 14,218 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల్‌కు పోలింగ్ ప్రారంభమైంది. కొన్ని సమస్యాత్మక కేంద్రాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ప్రక్రియను ముగించారు. మిగిలిన కేంద్రాల్లో సాయంత్రం 5 గంటల దాకా పోలింగ్ కొనసాగింది. సమయం ముగిసినప్పటికీ వరుసులో నిల్చున్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. జాంతారా జిల్లాలో అత్యధికంగా 76.16 శాతం ఓటింగ్ నమోదైంది. బొకారో జిల్లాలో అతి తక్కువగా 60.97 శాతం ఓటింగ్ నమోదైంది. జార?ండ్‌లో జరుగుతున్న ప్రజాస్వామ్య వేడుకలో ఓటర్లంతా ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఉదయం పిలుపునిచ్చారు. ప్రజలు వేసే ప్రతి ఓటు రాష్ట్రాన్ని మరింత బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని చెప్పారు. జార?ండ్‌లో ఈ నెల 13న తొలి విడత పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నెల 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# 25న వాయుగుండం

(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం: ఓవైపు చలిగాలులు ప్రారంభమైన తరుణంలో... భారీ వర్షాలు మరోసారి విరుచుకుపడనున్నాయి. దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ప్రాంతాల మీదుగా గురువారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా పయనించి ఆగ్నేయ బంగాళాఖాతంలో 23 నాటికి అల్పపీడనంగా మారనుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం.. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, 25 నాటికి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని వెల్లడించారు. క్రమంగా.. ఇది దక్షిణకోస్తా మీదుగా తమిళనాడు, శ్రీలంక తీరాల వైపు పయనిస్తుందనీ.. లేదంటే.. దక్షిణ కోస్తాంధ్రలోనే తీరం దాటే సూచనలు కూడా ఉన్నాయని వివరించారు. దీని ప్రభావంతో 25 నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని తెలిపారు. 23 నుంచి తీరం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం వెంబడి గంటకు 50 నుంచి 60 కిమీ వేగంతో బలమైన గాలులు వీస్తాయన్నారు. మత్స్యకారులు 23 నుంచి 27 వరకూ వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

# నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

హైదరాబాద్: రెండురోజుల పర్యటన కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం హైదరాబాద్‌కు రానున్నారు. గురు, శుక్రవారాల్లో (21, 22వ తేదీల్లో) ఆమె హైదరాబాద్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. గురువారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 6 ^ంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో దిగుతారు. అటునుంచి రాజ్‌భవన్‌కు చేరుకొని 6.20 గంటల నుంచి 7.10 వరకు విశ్రాంతి తీసుకొంటారు. రాత్రి 7.20 గంటలకు ఎన్టీఆర్ స్టేడియానికి చేరుకొని, అక్కడ నిర్వహిస్తున్న కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తిరిగి రాజ్‌భవన్‌కు చేరుకొని రాత్రి అక్కడే బస చేస్తారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు శిల్పకళా వేదికలో జరుగుతున్న 'లోక్ మంథన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. మ ధ్యాహ్నం 12.05 గంటలకు తిరిగి ఢిల్లీ బయలుదేరి వెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి.

# హిమాచల్ భవన్ జప్తు.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ సెటైర్లు

(మొదటి పేజీ తరువాయి)

తన చేతకాని ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీసుకున్న అప్పును తీర్చలేక ఢిల్లీలో హిమాచల్ భవన్‌ను కోల్పోవాల్సి వస్తుందని విమర్శలు గుప్పించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలు గారంటీలు ఇవ్వడం, చేతికందినన్ని అప్పులు చెయ్యడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చెయ్యించుకునే పరిస్థితికి రావడం కాంగ్రెస్ అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. మొన్న గారంటీలు అమలు చెయ్యలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి హస్తానికి తలెత్తిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. నేడు కాంగ్రెస్ చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇది ఎంత సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు. తమ హామీలకు నిధులు సమకూర్చడం కోసం చట్టబద్ధంగా గంజాయిని విక్రయించడానికి కాంగ్రెస్ అనుమతి కోరిందని ప్రస్తావించారు. మరి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడానికి ఏం విక్రయిస్తారంటూ రాహుల్ గాంధీని ప్రశ్నించారు.

# పరిశ్రమలు పెడుతుంటే ఎందుకంత కడుపుమంట?

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు చట్ట సవరణ చేయాలని ఆదేశించా. మా వెనకబడిన కొడంగల్‌ను స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పట్టించుకున్న వారులేరు. మా ప్రాంతంలో యువతకు ఉపాధి కోసమని పరిశ్రమలు పెడతానంటే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు ఎందుకంత కడుపు మంట? ఎందుకంతదుఃఖం? మీ హయాంలో ప్రాజెక్టుల కోసం ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించిన్రు. నేను కేవలం 1,100 ఎకరాలు తొండలు కూడా గుడ్లు పెట్టని భూమిని తీసుకుంటుంటే కాళ్లలో కట్టెలు పెడుతున్నరు. రౌడీ మూకలతో కలెక్టర్, ఆర్డీవోలపై దాడి చేయించారు. భూ సేకరణ లేకుండా పరిశ్రమలు ఎలా వస్తాయ్? బుద్ధి లేదా కేసీఆర్?..'అంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. 'రుణమాఫీ మీద లెక్కలు కావాలంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. రైతుల భూములు లాక్కున్న హరీశ్ సమాధానం చెప్పాలి. కేటీఆర్ ఉరుకులాట గమనిస్తున్నాం. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బావబామ్మర్దుల సంగతి చెప్తాం. వారికి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పరాజయాల పాలై మెదడు పోయింది..'అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన%-% ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి హెలీకాప్టర్‌లో వేములవాడ చేరుకున్న ముఖ్యమంత్రి తొలుత పలువురు మంత్రులతో కలిసి రాజరాజేశ్వరుడి ఆలయంలో కోడె మొక్కులు చెల్లించి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అద్దాల మండపంలో వేద పండితులు సీఎంను, మంత్రులను ఆశీర్వదించారు. అనంతరం ఆలయ విస్తరణ, ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ నిర్మాణం, మూలవాగు నుంచి ఆలయం వరకు రోడ్ల విస్తరణ, అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ (ఏటీసీ) తదితర మొత్తం రూ.679 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీసు కార్యాలయాన్ని వర్చువల్ విధానంలో



ప్రారంభించారు. మిడ్‌మానేరు నిర్వాసితులకు రూ.236 కోట్లతో 4,696 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 30వ తేదీలోపు మిగిలిన పనులన్నీ పూర్తి

'గత ఎన్నికల సమయంలో సమ్మక్క సారక్క ప్రాంతం నుంచి పాదయాత్ర మొదలుపెట్టిన రోజు కేసీఆర్ గడీలు కూలాలి, రాజన్నను మోసం చేసిన కేసీఆర్‌ను గద్దె దించాలి అనుకున్న. పరిహారం కోసం మిడ్ మానేర్ నిర్వాసితులు చేస్తున్న పోరాటంలో పాల్గొన్న. అధికారంలోకి వస్తే కళికోట ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పిన. కొండగట్టు హనుమంతుడి ఆశీర్వచనం తీసుకున్న. ఉమ్మడి జిల్లాలో అసంపూర్తిగా ఉన్నా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చా. ఈ నెల 30 తేదీ లోపు ఉమ్మడి కరీంనగర్ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లాకు వచ్చి మిగిలిపోయిన పనులన్నీ పూర్తయ్యేలా చూస్తారు. దేశానికి దిశ దశ చూపిన మహనీయుడు పీవీ నరసింహారావు సొంత జిల్లా కరీంనగర్ ప్రజల్లో చైతన్యం ఎక్కువ. సిరిసిల్ల జగిత్యాల రైతాంగ పోరాటాలు మర్చిపోలేం. 2004లో తెలంగాణ ఇస్తామని కరీంనగర్ గడ్డ మీద నుంచే సోనియాగాంధీ మాట ఇచ్చారు. జైపాల్‌రెడ్డి చాతుర్యంతో పొన్నం ప్రభాకర్ పెప్పర్ స్ప్రేలను ఎదుర్కొని కొట్లాడారు. ఆంధ్రలో, కేంద్రంలో ఓడిపోతామని తెలిసినా.. 4 కోట్ల తెలంగాణ వాసులకు ఇచ్చిన మాట కోసం సోనియా తెలంగాణ ఇచ్చారు..'అని రేవంత్ చెప్పారు. 'కాంగ్రెస్ మాటిస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నంను గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం తెచ్చిండు. అదే బండి సంజయ్ గెలిచి ఏం తెచ్చారు? వినోద్‌కుమార్, కేసీఆర్ నిధులు ఇచ్చి ఉంటే ప్రాజెక్టులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? రూ.7 లక్షల కోట్లు అప్పు తెచ్చిన కేసీఆర్ రూ.100 కోట్లతో రాజన్న గుడిని ఎందుకు అభివృద్ధి చేయలేకపోయాడు? మీ ఎమ్మెల్యే నిత్యం ప్రజల కోసమే పనిచేసే మనిషి. సిరిసిల్ల మెడికల్ కాలేజీకి హాస్టల్ ఇచ్చాం.

# జనంలోకి మనం..

(మొదటి పేజీ తరువాయి)

వారిని బలోపేతం చేస్తే ఏదైనా సాధ్యమే. త్వరలోనే క్షేత్రస్థాయిలో పర్యటిస్తా. ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తా. ఎన్నికల్లో ప్రజాతీర్పులు కొత్తకాదు. కానీ, 2024 ఎన్నికల్లో ప్రజలు తిరుగుబాటు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ టీడీపీ ఏర్పాటు, ఎన్నికల్లో పోటీ వంటివి అప్పట్లో సంచలనం సృష్టించాయి. మొన్న జరిగిన ఎన్నికలు అంతకంటే సంచలనంగా మారాయి. 93 శాతం స్ట్రైక్‌రేట్, 57 శాతం ఓట్ షేర్ వచ్చింది. 46 ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రజాతీర్పు ఇంతకుముందు చూడలేదు. ప్రజలు బాధ్యతతో రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న సంకల్పంతో ఓటేసి తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును గౌరవిస్తూ, ప్రజల నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి. ప్రజా ఆకాంక్షలు నెరవేరాలి. ప్రజల అంచనాలను అందుకునే బాధ్యత మనందరిపై ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు."ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా విభజిత ఏపీలో ఏ నేతకూ దక్కని గౌరవం నాకు దక్కింది. ఉమ్మడి ఏపీకి 9 ఏళ్లు సీఎంగా, పదేళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. నవ్యాంధ్రకు రెండోసారి ముఖ్యమంత్రిగా పని చేసే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రజలు, వారి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ వచ్చా. అందుకే ప్రజలు 4 దశబ్దాలుగా ఆదరిస్తున్నారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటా. నా రాజకీయ జీవితంలో ఎన్నో పదవులు చూశా. కష్టాలు పడ్డా. అవమానాలను భరించా. చివరికి క్లైమోర్ మైన్స్ పేల్చినా వేంకటేశ్వరస్వామి దయతో బయటపడ్డా. అధికారం నాకు కొత్తేమీ కాదు. 2024లో సీఎం అయిన తర్వాత రాష్ట్ర పరిస్థితి చూసి బాధ కలుగుతోంది. ఎంత తవ్వితే అన్ని అవకతవకలు, భయంకరమైన విషయాలు బయటకు వస్తున్నాయి"

**పెండింగ్ బిల్లులు పెద్ద సవాల్**

"వైసీపీది విధ్వంసక పాలన. గాడితప్పిన యంత్రాంగం, అప్పులు, తప్పులు, పాపాలు, నేరాలు మా ప్రభుత్వానికి సవాల్‌గా మరాయి. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నేను, పవన్, ప్రధాని మోదీ కలిసి చర్చించాం. కేంద్ర నుంచి పూర్తి సహకారం ఉంటుంది. విభజన తర్వాత ఒక్కో ఇటుక పేర్చుకుంటూ వెళ్తున్నాం. రాత్రికి రాత్రి ఏదీ సాధ్యం కాదు. రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల అప్పులున్నాయని సా?క్ష్యాధారాలతో సహా బయటపెట్టాం. పెండింగ్ బిల్లులు పెద్ద సవాల్‌గా మారాయి. మాకున్న అనుభవంతో వీటిని సెట్ చేశాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన ద్వారా ఎన్డీయే ప్రభుత్వం ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా పాలన కొనసాగిస్తాం""టీడీపీతోనే సంక్షేమం ప్రారంభమైంది.

# మాకు 'సాగర్' పగ్గాలివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: నాగార్జునసాగర్ పగ్గాలను తమకే అప్పగించాలని తెలంగాణ చేస్తున్న డిమాండ్‌తోపాటు ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీపై చర్చించడానికి డిసెంబర్ 3న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశం జరగనుంది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనున్న 19వ సమావేశం ఎజెండాలో మొత్తం 24 కీలక అంశాలను కృష్ణాబోర్డు చేర్చడంతో వీటిపై వాడీవేడీ చర్చ జరగనుంది. బోర్డు చైర్మన్, కన్వీనర్‌తోపాటు ఏపీ, తెలంగాణ అధికారులు హాజరు కానున్నారు.

'ఆనకట్టల భద్రత చట్టం 2021లోని సెక్షన్ 16(1ఏ) ప్రకారం నాగార్జునసాగర్ భద్రతకి సంబంధించిన నిఘా, 16(1బీ) ప్రకారంతనిఖీలు, 16(1సీ) ప్రకారం నిర్వహణ, పర్యవేక్షణ వంటి కార్యకలాపాలు తెలంగాణ పరిధిలోకే వస్తాయి. యావత్ జలాశయం కార్యకలాపాలన్నింటినీ తెలంగాణకే అప్పగించాలి. ఈ విషయంలో ఏపీ జోక్యానికి, తెలంగాణ విధుల ఆక్రమణకు తావులేదు. కృష్ణా బోర్డు సూచనల మేరకు రాష్ట్ర విభజన నాటి నుంచి సాగర్ డ్యామ్, కుడి, ఎడమ కాల్వల రెగ్యులేటర్ల నిర్వహణ, పర్యవేక్షణ తెలంగాణ చేతిలో ఉండగా, గతేడాది నవంబర్ 28న ఏపీ అధీనంలోకి తీసుకుంది. కుడికాల్వ రెగ్యులేటర్ నుంచి నీళ్లను విడుదల చేసింది. ఈ ఘటనకు పూర్వ స్థితిగతులను పునరుద్ధరించాలని కేంద్ర హోంశాఖ 2023 డిసెంబర్ 1న ఏపీని ఆదేశించింది'అనే అంశాలను తెలంగాణ సూచనల మేరకు ఎజెండాలో కృష్ణా బోర్డు పొందుపరిచింది. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి ఉన్న 811 టీఎంసీల వాటా నుంచి ఏపీ, తెలంగాణకు పంపకాలు జరగలేదు. రాష్ట్ర విభజన అనంతరం 2015లో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో 2015%-%16 అవసరాల కోసం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలను తాత్కాలికంగా కేటాయించారు.

# గయానాతో 10 ఒప్పందాలు


సైనికంగా గయానాకు కీలక మద్దతు అందజేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా బుధవారం గయానా చేరుకున్న ఆయనకు అపూర్వ స్వాగతం పలికింది. జార్జిటౌన్ విమానాశ్రయంలో అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీ, పలువురు మంత్రులు మోదీని స్వయంగా స్వాగతించారు. గత 56 ఏళ్లలో అక్కడ పర్యటించిన తొలి భారత ప్రధానిగా మోదీ నిలిచారు. తన పర్యటనతో ఇరు దేశాల మైత్రీ బంధం సుదృఢమవుతుందని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. గయానాలో జన్ ఔషధీ కేంద్రం ఏర్పాటుకు కూడా నిర్ణయం జరిగింది. పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై నేతలిద్దరూ లోతుగా చర్చించారు. ఇరు దేశాల సంబంధాల్లో మోదీ పర్యటన ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఇర్ఫాన్ అలీ అన్నారు. ఆయన్ను నేతల్లో చాంపియన్‌గా అభివర్ణించారు. మోదీ పాలన తీరు అద్భుతమన్నారు. భేటీ అనంతరం నేతలిద్దరూ మొక్కలు నాటారు. గయానా, గ్రెనెడా, బార్బడోస్ ప్రధాను లు కూడా మోదీతో భేటీ అయ్యారు. ^ం.

# నా తల్లి,చెల్లి పేరుతో రాజకీయాలు

అమరావతి: తన తల్లి విజయలక్ష్మి, చెల్లెలు షర్మిల పేరుతో రాజకీయం ఎందుకు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. కుటుంబంలో విబేధాలు ఉన్నమాట వాస్తవమేనని అంగీకరించారు. అదే సమయంలో... చంద్రబాబుకు కూడా కుటుంబం ఉంది కాదా అని జగన్ ప్రశ్నించారు. బుధవారమిక్కడ తాడేపల్లి ప్యాలెస్‌లో తన సానుకూల మీడియాను పిలిపించుకుని మాట్లాడారు. "పదేపదే షర్మిల పేరుతో ఎందుకు రాజకీయం చేస్తున్నారు? గతంలో షర్మిలపై నటుడు, టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ తప్పుడు ప్రచారం చేయించలేదా? చంద్రబాబు ఎప్పుడైనా తన తల్లిదండ్రులను ప్రపంచానికి చూపించారా...వారిని ఇంటికి పిలిచి భోజనం పెట్టారా... తలకొరివి పెట్టారా' అని ప్రశ్నించారు. దళిత మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై కేసులు మీద కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేశారంటూ తప్పుడు కేసు పెట్టారని, ఆ సమయంలో ఆయన అసలు ఊళ్లోనే లేరన్నారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టారంటూ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పైనా 8 కేసులు పెట్టారని పేర్కొన్నారు. 'సోషల్‌మీడియాలో టీడీపీ నేతలు ఫేక్ ఖాతాలను సృష్టిస్తున్నారు. తప్పుడు వ్యాఖ్యలను, అసభ్యకర పోస్టులను పెడుతున్నారు. వారే తిడతారు. తిరిగి వారే కేసులు పెడతారు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పోలీసులను ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారని ఆరోపించారు. "రిటైర్డ్ పోలీసు అధికారులు... ఆర్పీ ఠాకూర్, ఏబీ వెంకటేశ్వరరావు, యోగానంద్‌తో ఒక జట్టును సీఎం చంద్రబాబు ఏర్పాటుచేశారు. ఈ ముగ్గురూ....మాట వినని అధికారులు, వైసీపీ నేతల సమాచారం జిల్లాల్లోని టీడీపీ నేతల నుంచి తీసుకుంటున్నారు. వారిపై కక్షసాధింపునకు ఆ సమాచారం వాడుకుంటున్నారు. పోలీసులు అక్రమంగా నిర్బంధించి .. ముఖానికి మాస్కులు వేసి .. కొడుతున్నారు. థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ తీసిన వీడియోలు ప్రభుత్వ పెద్దలకు పంపుతున్నారు. ఈ వీడియోలను వారు సంతోషంగా చూస్తూ, తమ శాడిజం బయటపెట్టుకుంటున్నారు" అని జగన్ విమర్శించారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సజావుగా సాగుతుంది

## ఇప్పటివరకు 75% సర్వే పూర్తి... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు








**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 20 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సజావుగా కొనసాగుతోందని, ఈ సర్వేకు ప్రజలందరూ సృహుద్భావంతో సహకరిస్తుండటంతో, ప్రస్తుతం జిల్లాలో 75% సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు .బుధవారం సంగారెడ్డి పట్టణంలోని 32 వార్డుల్లో సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ, "సమగ్ర ఇంటింటి సర్వే ముఖ్య ఉద్దేశం ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతికి అవసరమైన వివిధ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరిచేందుకు సరైన ప్రణాళికలు రూపొందించడం. ప్రజల సహకారంతో ఈ సర్వే విజయవంతంగా కొనసాగుతోంది," అని తెలిపారు. సర్వేకు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు.సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి వంటి రంగాల్లో ప్రజల స్థితిగతులపై అధ్యయనం చేసి, వారికోసం ప్రభుత్వం తగిన కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్వే నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత కాలపరిమితిలోనే పూర్తి చేయాలని సూచించారు.ఈ సర్వే ద్వారా ప్రభుత్వానికి సమగ్రమైన డేటాలభిస్తుంది ,తద్వారా నూతన ప్రణాళికల రూపకల్పనకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు . ఈ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం పూర్తీ స్థాయిలో పనిచేస్తోందని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్, తహసీల్దార్ దేవదాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రిన్సిపాల్ ల సంఘం మహిళా కార్యదర్శిగా రజిత

**ఆందోల్, నవంబర్ 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్ ల సంఘం మహిళా కార్యదర్శిగా జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజితా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం తరపున శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు శ్రీనివాస్, విఠల్, గోవర్ధన్ రెడ్డి, నూనె శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, జీల మల్లేశం, జక్కుల మల్లేశం, రాజ్ కుమార్, అనిత, శశికళ, ప్రసన్న, రషీద్ గౌస్, నర్సింలు,బాల్ రాజు పాల్గన్నారు.

## ఇరుకుంట తండా యువత ఆధ్వర్యంలో దోమల నివారణ యంత్రనీ గ్రామ పంచాయతీకి అందించడం జరిగింది

**శంకర్ పల్లి నవంబర్ 20:(డైలీ రిపోర్ట్):** ఇరుకుంట తండాగ్రామపంచాయతీకీ యువత ఆధ్వర్యంలో దోమల నివారణ యంత్రం సెక్రటరీ గారికి అందించడం జరిగింది. సహృదయంతో మంచి పనులు చేస్తున్న యువకులందరినీ కూడా గ్రామపంచాయతీ సెక్రటరీ గారు ధన్యవాదాలు తెలియజేస్తూ యువతను అభినందించారు. ఇలాంటి సేవాభావాలు గ్రామ పంచాయతీకి అభివృద్ధికి ఎంతో తోడ్పడుతాయని కొనియాడారు. యంత్రం అందించిన వారిలో ప్రత్యేకంగా రమేష్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ %ూ.౨%. సెల్ ఉపాధ్యక్షులు గారికి గ్రామా ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువతలు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ సేవలు అభినందనీయం




## పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20:** రోటరీ క్లబ్ రివర్ సైడ్ భద్రాచలం క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మడిపెద్ది రమేష్ అధ్యక్షతన నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని లోని ఎనిమిదవ తరగతి చదువుతున్న బాలికలకు పది సైకిళ్లను లకు మరియూ రోడ్లపై చిరు వ్యాపారం చేసుకునే నిరుపేదలకు తోపుడుబండ్లను, వికలాంగులకు ఐదు వీల్ చైర్లను నాగినేనిప్రోలు రెడ్డిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ డి.ఎస్.పి ఆర్ సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం వారి సేవలు ప్రశంసనీయమని ఇటువంటి సేవా కార్యక్రమాలను దాతలు అందరూ ముందుకు వచ్చి చేయాలని ముఖ్యంగా విద్యార్థులకు సైకిల్ బహుకరణ వారి భవిష్యత్తుకు పునాది బాటలు వేస్తుందని ప్రశంసించారు. అదేవిధంగా తోపుడు బండ్లను ముఖ్యఅతిథిగా హాజరైన పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.రోటరీ నాయకులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి సహకారంతో, పాల్వంచ డి యస్ పీ .సతీష్ కుమార్ చేతులమీదుగా సంతోషంగా ఉందని, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వారి సహకారంతో 8వ తరగతి చదువుతున్న బాలికల కు ఉచితంగా 10 సైకిళ్ళు, రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ వారి సహకారంతో అయిదుగురు పేదలకు 5 తోపుడు బండ్లు, రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ వారి సహకారంతో ఐదుగురు వికలాంగుల కు వీల్ చైర్స్ ఉచితంగా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మడిపెద్ద రమేష్ ప్రోగ్రాం చైర్మన్ బాచిన రామకృష్ణ క్లబ్ కార్యదర్శి గంజి సంపత్ కోశాధికారి ధనకొండ రాఘవయ్యలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ .వినయ్ కుమార్, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియూ మండల విద్యాశాఖ అధికారి అయిన యం.యధుసింహరాజు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



## లగచర్ల బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మెదక్ జిల్లా జీ వి ఎస్ అధ్యక్షులు రాజేందర్ నాయక్

**మెదక్/వికారాబాద్ నవంబర్ 20(డైలీ రిపోర్ట్):** వందల మంది పోలీసులను పెట్టి నిర్భందించాలనుకున్న,ఎక్కడికక్కడ అరెస్టులు చేసిన,లగచర్లకు చేరుకున్నామ్మన్నారు . మా గిరిజన ఆడపడుచులకు పరామర్శించినం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ వెంట యావత్తు తెలంగాణ గిరిజన జాతి ఉంది . ఏమి భయపడకండి, మేమందరం మీకు తోడుంటాం అని ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ప్రాణం పోయిన నమ్ముకున్న భూమిని వదిలి పెట్టం కేసులు పెట్టిన బేధరం అని మాకు వారు తెలపడం జరిగిందన్నారు .ఉదయం 7 గంటలకు వారిని పరామర్శించి తండా నుండి బయటికి వస్తుంటే మమ్మలిని అరెస్టు చేసి బొమ్రాస్ పేట్ స్టేషన్ కు తరలించి సాయంత్రం 5 గంటలకి సొంత పూచికత్తు పై విడుదల చేయడం జరిగింది.

## మత్యకార గంగపుత్ర కులస్తులను ఎస్టి ఎస్సిలుగా గుర్తించాలి

### తెలంగాణ గంగపుత్ర సంఘం




**సంగారెడ్డి/మెదక్ , నవంబర్ 20(డైలీ రిపోర్ట్):** తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ ఛైర్మెన్ ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపుర్వకంగా కలిసి గంగపుత్రులను ఎం బి సి ల జాబితాలో చేర్చాలని వినతి పత్రము అందించారు .అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు గత ప్రభుత్వము 36 బి సి కులాలను ఎం బి సి జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు సాంప్రదాయ మత్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ పేదరికంలో ఉండి విద్య రాజకీయ ఆర్థిక సామజిక రంగలలో అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు దేశములో చాలా రాష్టలలో సాంప్రదాయ మత్యకార గంగపుత్ర కులస్తులను ఎస్ టి ఎస్ సి లుగా గుర్తించారన్నారు. తెలంగాణలో బి సి ఏ సీరియల్ నెంబర్ ఒకటిలో ఉన్న గంగపుత్రులను ఎం బి సి జాబితాలో చేర్చాలని తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ కు వినతి పత్రము అందించినట్లు తెలిపారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్



**శంకర్‌పల్లి: నవంబర్ 20: (డైలీ రిపోర్ట్): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా:** ఉండాలని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోల్పోతున్నారన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని తెలిపారు. పాఠశాలలో ర్యాగింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎస్ఐ సుందరయ్య మాట్లాడుతూ యువత దురలవాట్లకు లోనుకాకుండా పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐటీ పార్క్ నిర్మాణ పనులకు భూమి పూజ...

## సాకారం కానున్న యువత ఆశలు...

### కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ నిర్మాణం భూమి పూజతో ప్రారంభం - కై టి యా అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్





**మేడ్చల్ - మల్కాజ్గిరి/నవంబర్ 20(డైలీ రిపోర్ట్):** కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ నిర్మాణం భూమి పూజతో ప్రారంభం - కై టి యా అధ్యక్షుడు, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు.మేడ్చల్ మెట్రో రైలును కూడా ఫేజ్ 2 లో సాధిస్తాం - ఓరుగంటి వెంకటేశ్వర్లుమేడ్చల్ మెట్రోరైల్ సాధన సమితి.కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిని దాటింది , భూమి పూజా కార్యక్రమం తర్వాత అధికారికంగా గ్రౌండ్‌వర్క్ ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం సహకారంతో 2017 నుంచి ఈ ప్రాజెక్టుకు నిరంతర సహకారం కొనసాగుతున్న లాస్య ఇన్ఫోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, కొంపల్లి ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ (కిటీఈఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనేక సంవత్సరాల నిరంతర నిరీక్షణ తర్వాత, తెలంగాణ ప్రభుత్వం కండ్లకోయలో వ సువిశాలమైన 12 ఎకరాల స్థలాన్ని కేటాయించింది, ఇది 2022లో మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ నేతృత్వంలో జరిగిన శంకుస్థాపన వేడుకతో ముగిసింది. అయితే ఈ ప్రయాణంలో స్పందన లేకపోవడంతో బాటు అడ్డంకులు ఎదురయ్యాయి. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( టి ఎస్ ఐ ఐ సి ) జారీ చేసిన నిర్మాణ టెండర్ల కోసం భావి బిల్డర్లకు యాదవ్ మరియు అతని బృందం ఎంతగానో సహకరించారు. డిపార్ట్‌మెంట్ మరియు వివిధ ఐటీ పార్క్ డెవలపర్‌లతో నిరంతర సంభాషణలలో నిమగ్నమై ఉన్నారు. అంతిమంగా, బెంగళూరులో ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎస్ఎంఎస్ ఇన్‌ఫ్రా, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ ) మోడల్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడానికి ముందుకొచ్చింది.కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్‌లో 30,000 ఉద్యోగాల కల్పన అంచనాతో, ఐటీ నివాస మరియు వాణిజ్య కార్యకలాపాల కోసం ప్రత్యేక బ్లాకులను కలిగి ఉంది. "ఈ ఐటి ప్రాజెక్ట్ నార్త్ ఐటి కారిడార్ అభివృద్ధిలో ఒక మైలురాయి మాత్రమే కాదుబీ ఇది ఈ ప్రాంతానికి పరివర్తనకు ప్రాతినిధ్యం వహిస్తుంది" అని ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు.ఈ అభివృద్ధితో పాటు, హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు 2వ దశ విస్తరణలో భాగంగా సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మేడ్చల్ మెట్రో రైలును సాధించడంపై యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మేడ్చల్ మెట్రో రైల్ సాధన సమితి, క్రియాశీల సభ్యునిగా, యాదవ్ విస్తృత ప్రచారానికి నాయకత్వం వహించారు, మేడ్చల్ మెట్రో రైలు కోసం 100,000 సంతకాలను సమీకరించాలనే ఆకాంక్షతో ఇప్పటి వరకు 20,000 సంతకాలను సేకరించారు. ఇంకా సంతకాల సేకరణ కొనసాగుతోంది.ఉత్తర హైదరాబాద్‌కు ఇది చాలా కీలకమైన సమయం అని యాదవ్ అన్నారు. "నగరం చుట్టుపక్కల 360-డిగ్రీల అభివృద్ధి చాలా అవసరం, మరియు మేడ్చల్ మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ మరియు మొత్తం అభివృద్ధిని మెరుగుపరచడానికి ఐటీ పార్కులు మరియు మెట్రో రైలు సేవల స్థాపన అత్యవసరం. అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఈ అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలని సంఘం సభ్యులు కోరుతున్నారు . మనం ముందుకు సాగుతున్నప్పుడు, కండ్లకోయ గేట్‌వే ఐటీ పార్క్ మరియు ఊహించిన మెట్రో రైలు ఉపాధి అవకాశాలను పెంపొందించడమే కాకుండా, హైదరాబాద్ ఉత్తర కారిడార్ యొక్క ఆర్థిక ప్రకృతి దృశ్యాన్ని వేగవంతం చేయడంలో ఉత్ప్రేరకంగా కూడా పనిచేస్తాయి..

# జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25




**సంగారెడ్డి ,నవంబర్ 20 (డైలీ రిపోర్ట్):** పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 21 ,22 %ū% 23 వ తేదీలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి స్థానిక సెయింట్ ఆంటోని ఉన్నత పాఠశాల శాంతినగర్ లో ప్రింట్ అండ్ మీడియా వారితో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మీడియా వారితో మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగినదని, ఈ సంవత్సరం అన్ని యాజమాన్యాల పాఠశాలలు కలిపి సుమారు 850 వరకు ఎక్స్ బిట్స్ ప్రదర్శనకు వస్తాయని మరియు ఇన్స్పైర్ కు సంబంధించి 95 ఎగ్జిట్ వస్తాయని తెలియజేశారు. ఈ సంవత్సరం ప్రధాన అంశంగా సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశానికి అనుబంధంగా ఏడు ఉపాంశాలతో జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఇందులో 1.రవాణా కమ్యూనికేషన్ 2.వ్యర్థాల నిర్వహణ
3.ఆహారం ఆరోగ్యం మరియు పరిశుభ్రత
4.సహజ వ్యవసాయం 5.విపత్తుల నిర్వహణ
6.గణిత నమూనాలు మరియు గణన ఆలోచనలు
7.వనరుల నిర్వహణ లాంటి ఉప అంశాలు ఉంటాయని తెలియజేశారు.

21వ తేదీ రోజు వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉదయం 7:30 నుండి ప్రారంభం అవుతుందని విద్యార్థులందరూ కూడా తమకు సంబంధించిన సబ్ టీమ్స్ వారిగా కేటాయించబడిన కౌంటర్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .వెంకటేశ్వర్ల తో పాటు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి , మాజీ సైన్స్ అధికారి విజయ్ కుమార్ , నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్, కోహిర్ మండల విద్యాధికారి, ప్రింట్ అండ్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్ భాస్కర్ , స్థానిక సెయింట్ ఆంథోని ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## పటాన్చెరు సిఐ గా వినాయక రెడ్డి

**పటాన్చెరు, నవంబర్ 20: డైలీ రిపోర్ట్ :** పటాన్చెరు పోలీస్ స్టేషన్ సిఐగా వినాయక్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ రెడ్డి మల్టీ జోన్ %××% ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు. గతంలో బీడీఎల్ భానూరు పోలీస్ స్టేషన్ సిఐగా వినాయక్ రెడ్డి బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వినాయక రెడ్డి మాట్లాడుతూ.. అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్చెరు పరిధిలో నేర నియంత్రణకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు నిఘా పెంచుతూ, అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. అనంతరం డిఎస్పి రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## జడ్చర్ల మున్సిపల్ బీఆర్ఎస్ కైవసం

### జడ్చర్ల చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కోనేటి పుష్పలత



**జడ్చర్ల అర్బన్ నవంబర్ 20 :** జడ్చర్ల మున్సిపాలిటీకి 2021లో ఎన్నికలు జరగగా 27 కౌన్సిలర్ స్థానాలకు 23 బీఆర్ఎస్, చెరో రెండు స్థానాలు బీజేపీ, కాంగ్రెస్ గెలుచుకున్నాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీ భర్త పెత్తనం చెలాయిస్తుండడంతో, అందరూ కలిసి దోరేపల్లి లక్ష్మీపై జూలై 25న అవిశ్వాస తీర్మాణం పెట్టి దించారు.ఎట్టకేలకు ఇన్ని రోజుల తర్వాత చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించగా మెజారిటీ బలం ఉన్న బీఆర్ఎస్ మళ్లీ పీఠాన్ని దక్కించుకుంది...

## ప్రభుత్వ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్



నారాయణపేట - మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 100 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు కొద్దిసేపటికి తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు విరేచనాలు చేసుకున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. దాదాపుగా 100 మంది విద్యార్థులు స్పృహ లేకుండా పడిపోవడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మాగనూర్ ఫుడ్‌పాయిజన్ ఘటనపై సీఎం రేవంత్ ఆగ్రహం



ఘటనపై కలెక్టర్‌ను ఆరా తీసిన సీఎం రేవంత్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం నిర్లక్ష్యంగాఉన్న అధికారులను సస్పెండ్ చేయాలనిఆదేశం ఇలాంటి ఘటనలు పునరావృతమైన కఠిన చర్యలుంటాయన్న సీఎం సమగ్ర నివేదికఅందించాలని కలెక్టర్‌ను ఆదేశించిన సీఎం విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం .

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707